# ప్రభాత సమాచారం

https: epaper.
prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ శుక్రవారం | 7 మార్చి 2025 | ■ 8 పేజీలు




## విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ - ప్రభుత్వ బాలికల పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్



# క్షీణిస్తున్న భూసారం
# క్షోభిస్తున్న భూమాత

■ తగ్గుతున్న భూసారం.. భవిష్యత్తు అంధకారం ■ నిర్జీవంగా మారుతున్న పంట భూములు, సహజత్వాన్ని కోల్పోతున్న పుడమి తల్లి

■ కలుషితమవుతున్న భూములు, కష్టంగా మారిన సాగు ■ నీటి కొరత, అధిక వినియోగం ■ అధిక రసాయనిక ఎరువుల వినియోగం

■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

మనిషి అభివృద్ధి పేరిట ప్రకృతిని మితిమీరి వినియోగం చేస్తున్న కొద్దీ భూమి సహజ స్వరూపం మారిపోతోంది, వ్యవసాయానికి కీలకమైన భూసారం రోజురోజుకూ తగ్గిపోతోంది, ఒకప్పుడు ఎంతో సారవంతంగా, అన్నీ రకాల పంటలు పండించేందుకు వీలుగా ఉండే భూమి ఇప్పుడు నిస్సారంగా, పోషకాల లోపంతో తన సహజత్వాన్ని కోల్పోతుంది. మన పూర్వీకులు ఎటువంటి ఎరువులు, పురుగులు మందులు వాడకుండానే అన్నీ రకాల పంటలను భూమిలోని సహజ పోషకాలు, సూక్ష్మ జీవుల సహాయంతోనే పండించే వారు, అలాంటి వారు ఎటువంటి అనారోగ్య సమస్యలు లేకుండా చాలా సంవత్సరాల పాటు సంతోషకరమైన జీవితాన్నీ గడిపేవారు, కానీ పెరుగుతున్న జనాభాకు తగినంత ఆహార లభ్యత కొరకు హరిత విప్లవం తరువాత, హైబ్రిడ్ వంగడాలు రావడం విరివిగా రసాయన ఎరువులు, పురుగుమందుల వాడకం పెరగడం వలన నేల ఆరోగ్య స్థితి పూర్తిగా దెబ్బతిన్నది, అలాగే నానాటికి సాగు విధానాలు పూర్తీగా మారిపోయి భూమిని నిస్సారంగా మారుస్తున్నాయి.

6లో



8లో

## లాంగ్ వాల్ ప్రాజెక్టు మాకొద్దు

■ తేల్చిచెప్పిన పాత శాంతిఖని పరిసర గ్రామాల ప్రజలు

■ ఉద్రిక్తత మధ్య ప్రజా అభిప్రాయ సేకరణ ■ రైతుల నిరసన సెగ..

■ సింగరేణిదంతా మోసమే ■ ఆ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా నినాదాలు

లాంగ్ వాల్ ప్రాజెక్టు తమకొద్దని పాత శాంతిఖని పరిసర గ్రామాల ప్రజలు తేల్చి చెప్పారు. మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పాత భూగర్భ శాంతిఖని ఆవరణలో గురువారం సింగరేణి యాజమాన్యం, పర్యావరణ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం చేపట్టారు. శాంతిఖని లాంగ్ వాల్ ప్రాజెక్టు బొగ్గు ఉత్పత్తి ప్రక్రియకి అనుమతి తీరింది. కాలుష్య నియంత్రణ మండలి అనుమతి కోసం ఈ పబ్లిక్ హియరింగ్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ మోతీలాల్, మందమర్రి జీఎం దేవేందర్, పర్యావరణం కాలుష్య నియంత్రణ మండలి అధికారి లక్ష్మణ్ ప్రసాద్ హాజరయ్యారు. లాంగ్ వాల్ ప్రాజెక్టు వద్దంటూ ప్రాజెక్టు వ్యతిరేక కమిటీ ఆధ్వర్యంలో రైతులు ఆందోళనకు దిగారు.

## టెన్త్‌లో వందశాతం ఉత్తీర్ణత సాధించాలి




పదవ తరగతి పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించాలని నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులతో టెన్త్ పరీక్షలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షల్లో జిల్లాలోని ప్రతీపాఠశాలలో విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. గత రెండు సంవత్సరాలుగా పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో రాష్ట్రంలోనే జిల్లా మొదటి స్థానంలో నిలిచిందని, ఈ సంవత్సరం ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేయాలన్నారు.



8లో

## అభివృద్ధి పనులకు నిధులు కేటాయించండి

అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని తెలంగాణ రాష్ట్ర ట్రైబల్ వెల్ఫేర్ కార్యదర్శి శరత్‌ను ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు గురువారం కలిసి వినతి పత్రం అందజేశారు. ఉట్నూర్ మండల కేంద్రంలోని నూతన ఐటిడిఏ భవన నిర్మాణంతో పాటు వివిధ అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని ఆయన కోరారు.

## గంజాయిని కలిసికట్టుగా అరికడదాం



3లో

## అప్పుల బాధతో రైతు దంపతుల ఆత్మహత్యాయత్నం

భర్త మృతి, భార్య పరిస్థితి విషమం నేరడిగొండ మండలం వడూర్ గ్రామంలో విషాదం



నేరడిగొండ మండలం వడూర్ గ్రామం లో ఓ రైతు దంపతులు అప్పుల ఇబ్బంధులతో ఆత్మహత్యకు ఒడిగట్టారు. భర్త మృతి చెందగా భార్య పరిస్థితి విషమంగా ఉంది. 5లో

## పదోతరగతి పరీక్షల్లో
# వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

### విద్యాశాఖ అధికారుల సమీక్షా సమావేశంలో నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్, మార్చి 6 (ప్రభాత సమాచారం)**

పదవ తరగతి పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులతో పదవ తరగతి పరీక్షలపై ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షల్లో జిల్లాలోని ప్రతి పాఠశాలలో విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించాలని ఆదేశించారు. గత రెండు సంవత్సరాలుగా పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో రాష్ట్రంలోనే




నిర్మల్ జిల్లా మొదటి స్థానంలో నిలుస్తూ వచ్చామని, ఈ సంవత్సరం ఉత్తమ ఫలితాలు సాధించేలా విద్యార్థులను సన్నద్ధం చేయాలని సూచించారు. ప్రత్యేక పరీక్షలు నిర్వహిస్తూ బోర్డు పరీక్షలకు సిద్ధం చేయాలన్నారు. పరీక్షల్లో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలన్నారు. నిరంతరం ప్రత్యేక తరగతులను నిర్వహిస్తూ విద్యార్థుల అనుమానాలను నివృత్తి చేయాలన్నారు. పరీక్షల సన్నద్ధానికి ప్రత్యేకంగా సమయసారిణి రూపొందించాలన్నారు. విద్యార్థులను మానసికంగా దృఢంగా చేసి పరీక్షలపై భయాన్ని తొలగించాలని సూచించారు. పాఠాలను సులభంగా గుర్తుంచుకునే విధంగా మెళకువలు నేర్పించాలన్నారు. సబ్జెక్టుల వారీగా వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ఆయా సబ్జెక్టుల ఉపాధ్యాయులచే వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. పరీక్షలు సమీపిస్తున్నందున వందశాతం విద్యార్థులు తరగతులకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని, తరచూ పాఠశాలకు హాజరు కాని విద్యార్థులను గుర్తించి ఉపాధ్యాయులు వారి తల్లిదండ్రులతో మాట్లాడి తరగతులకు హాజరయ్యేలా చూడాలన్నారు. ఉపాధ్యాయులు, అధికారులు అంకిత భావంతో పనిచేసి ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేయాలన్నారు. పరీక్షల నిర్వహణ, ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరు శాతానికి సంబంధించిన వివరాల నివేదికలను ఎప్పటికప్పుడు అందజేయాలన్నారు. మార్కులను సులువుగా సాధించేందుకు అవకాశం ఉన్న గ్రాఫ్, టేబుల్స్, పటాలు, తదితర విషయాలలో విద్యార్థులకు మెళకువలను నేర్పించాలన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డీఈఓ పి. రామారావు, ఎంఈఓలు, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కేజీబీవీల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

---

## పల్సి గ్రామ పంచాయతీ
# కార్యదర్శిపై ఎంపీఓ ఆగ్రహం



**కుభీర్, మార్చి 6 (ప్రభాత సమాచారం)**

గ్రామ పంచాయతీలో ఉన్న సమస్యలను పరిష్కరించకుండా ఇష్టానురీతిలో వ్యవరించిన పల్సి గ్రామ పంచాయతీ కార్యదర్శి పై మండల పంచాయతీ అధికారి మోహన్ సింగ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం మండలంలోని పల్సి గ్రామ పంచాయతీని సందర్శించగా గ్రామంలో ఎక్కడ చూసిన చెత్త చెదారంతో మురికి కాలువలు, నిండిపోవడం చూసి ఎంపీఓ ఆగ్రహం వ్యక్తం చేశారు. దింతో షెగ్రిగేషన్ షెడ్, శానిటేషన్ నర్సరీలను పరిశీలించగా పనులపై అసంతృప్తి వ్యక్తం చేశారు. దీంతో రెండు రోజుల్లో గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కారం కాకుంటే పంచాయతీ కార్యదర్శి పై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ సందర్భంగా ఎంపీఓ మాట్లాడుతూ రానున్న వేసవి కాలంలో గ్రామమలో మంచి నీటి సమస్యలు ఏర్పడే అవకాశం ఉంటుంది దీంతో ముందుగా సమస్య రాకుండా చర్యలు తీసుకొని ప్రజలకు ఇబ్బందులు రాకుండా చూడలన్నారు. అదే విదంగా 100శాతం ఇంటి పన్ను వసూల్ చేసేలా చూడలన్నారు.ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి పాండురంగ్ సింగ్ సిబ్బంది ఉన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో మహిళా పోలీసులు

**ముథోల్, మార్చి 6 (ప్రభాత సమాచారం)**

భైంసా మండలం దేగాంలో గురువారం మహిళా పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని జిల్లా ఎస్పీ ఆదేశానుసారం భైంసా రూరల్ సీఐ నైలు ఆధ్వర్యంలో ఈ తనిఖీలు నిర్వహించారు. సరైన ధ్రువపత్రాలు తప్పకుండా కలిగి ఉండాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మహిళా పోలీసులు వాహనదారులకు సూచించారు.



## మూఢ నమ్మకాలపై మ్యాజిక్ షో

**జన్నారం, మార్చి 6 (ప్రభాత సమాచారం)**

జన్నారం మండలం కలమడుగు వివేకానంద పాఠశాలలో మూఢ నమ్మకాలపై ప్రముఖ మెజిషియన్ మహ్మద్ ఇస్మాయిల్ మ్యాజిక్ షో చేశారు. మాయలు, మంత్రాలు, దయ్యాలు, భూతాలు లేవని, మోసం చేయడానికి వచ్చే వారిని నమ్మవద్దని విద్యార్థులకు మ్యాజిక్ షో ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా డబ్బాలో నుంచి జాతీయ పతాకం తీయడం , బ్లేడ్లను మింగడం, గుడ్డు మాయం చేయడం, డబ్బులు మాయం చేయడం ఎలాగో టెక్నిక్ తో చేసి చూపించాడు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం సతీశ్‌గౌడ్, తిరుపతి తదితరులున్నారు.





## సైబర్ సెక్యూరిటీపై విద్యార్థి దశ నుంచే
# అవగాహన ఉండాలి

### లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్

**నిర్మల్, మార్చి 6 (ప్రభాత సమాచారం)**

జిల్లా యంత్రాంగం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బాలశక్తి కార్యక్రమంలో భాగంగా కేజీబీవీ దస్తురాబాద్ పాఠశాలలోని విద్యార్థులకు ఎల్‌డిఎం రామ్ గోపాల్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత సైబర్ సెక్యూరిటీ గురించి క్విజ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ క్విజ్ కార్యక్రమంలో మొత్తం ఐదు జట్లు పాల్గొనగా విజేతలుగా నిలిచిన జట్లకు బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే పిల్లల్లో ఆర్థిక అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉందని, గ్రామీణ ప్రాంతాల్లో నివసించే తల్లిదండ్రులకు డబ్బు యొక్క పొదుపు, పెట్టుబడి, రిస్క్, దుబారా ఖర్చులు చేయకుండా అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ తిరుపతి, పాఠశాల సిబ్బంది, సిఎఫ్ఎల్ వాలంటీర్ ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

---



## శాంతిభద్రతలకు అవరోధమయ్యే
# భూసమస్యలపై తక్షణ చర్యలు

### మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, మార్చి 6 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో శాంతిభద్రతలకు అవరోధంగా మారే భూ సంబంధిత సమస్యల పరిష్కారంపై తక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. సమస్యల పరిష్కారం దిశగా మండల, సబ్-డివిజన్, జిల్లా స్థాయిలలో కమిటీలు ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మండల స్థాయి కమిటీలో తహశీల్దార్, ఎస్.హెచ్.ఓ.లు ఉంటారని, నివాస ప్రాంతాలు, నిర్మాణ అనుమతులు, సరైన అనుమతులు లేని అక్రమ కట్టడాలపై మండల పంచాయతీ అధికారి, మున్సిపల్ కమీషనర్లను ప్రత్యేక అధికారులుగా తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మండల కమిటీ ప్రతినిధులు ప్రతి సోమవారం ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించి రిజిస్టర్లో వివరాలు నమోదు చేసి గ్రీవెన్స్ నంబర్ కేటాయిస్తారని తెలిపారు. దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి క్షేత్రస్థాయిలో విచారించడం జరుగుతుందని, కనీసం 15 రోజులు, గరిష్టంగా 21 రోజులలోగా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కోర్టులో పరిష్కారమయ్యే సమస్యలపై సంబంధిత అర్జీదారులకు అవగాహన కల్పించి తగు సూచనలు చేయడం జరుగుతుందని తెలిపారు. మండల పరిధిలోని రెవెన్యూ, పోలీస్, మున్సిపల్, పంచాయతీరాజ్ శాఖల అధికారులు కమిటీ సూచనలు అనుసరించాలని తెలిపారు. సబ్ డివిజన్ స్థాయిలో రాజస్వ మండల అధికారి, ఎ.సి.పి.లు ఉంటారని, మండల స్థాయి కమిటీ పనితీరును 15 రోజులకు ఒకసారి పరిశీలిస్తారని, సమస్యల పరిష్కారంలో మండల కమిటీకి తగు సూచనలు చేస్తారని, డివిజన్ స్థాయిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత మండల స్థాయి కమిటీకి సిఫారసు చేసి పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటారని తెలిపారు. జిల్లా స్థాయి కమిటీలో జిల్లా కలెక్టర్, డి.సి.పి. ఉంటారని, మండల, సబ్-డివిజన్ స్థాయి దరఖాస్తుల ప్రక్రియపై నెలవారి సమీక్ష నిర్వహిస్తారని, 21 రోజులలో పరిష్కారం కాని దరఖాస్తులను జిల్లా స్థాయి కమిటీకి పంపించాలని తెలిపారు. నకిలీ / తప్పుడు ధ్రువపత్రాలుగా అనిపించినట్లయితే తదుపరి చర్యల కొరకు జిల్లా స్థాయి కమిటీకి పంపించాలని తెలిపారు. కమిటీల సంబంధిత పనితీరు, ఫిర్యాదులు, సందేహాల నివృత్తి కొరకు జిల్లా స్థాయిలో కాల్ సెంటర్ ఏర్పాటు చేసి 08736 - 250106 నంబర్ను అందుబాటులో ఉంచడం జరుగుతుందని, కమిటీకి సంబంధించిన అధికారులు నిబంధనలను పాటిస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, విధులలో నిర్లక్ష్యం, అలసత్వం వహిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.



# గంజాయిని కలిసికట్టుగా అరికడదాం

- జిల్లా కలెక్టర్ రాజర్షి షా - గంజాయి పండించడం, వాడడం చట్టరీత్యా నేరం - జిల్లా ఎస్పీ గౌష్ ఆలం
- ప్రతి కళాశాలలో ఆంటీ డ్రగ్ కమిటీల ఏర్పాటు చేయాలి - విద్యార్థులు, యువతకు అవగాహన తప్పనిసరి

**ఆదిలాబాద్, మార్చి 6 (ప్రభాత సమాచారం)**

గురువారం కలెక్టర్ కాన్ఫరెన్స్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో మాదక ద్రవ్యాల నిర్మూలనకై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గౌష్ ఆలం, అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ఉట్నూర్ సబ్ కలెక్టర్ యువరాజ్, శిక్షణ ఐఏఎస్ అభిజ్ఞన్ పోలీసు, మెడికల్, కళాశాల అధ్యాపకులు, ట్రాన్స్పోర్ట్, ఎక్సైజ్ శాఖల అధికారులు ఈ సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల నిర్మూలన, గంజాయి నిర్మూలన ఆదిలాబాద్ జిల్లాలో సమిష్టిగా కృషి చేయడం వల్ల నిర్మూలించవచ్చుని తెలిపారు. ప్రతి కళాశాల నందు ఆంటీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేసి, పోలీసు, తల్లి దండ్రులు విద్యార్థులు, అధ్యాపకులు కమిటీలో ఉండే విధంగా చూసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు ప్రతి వారం గంజాయి వల్ల మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్ధాలు పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ చైతన్యపరచాలని సూచించారు. ఎవరైనా గంజాయి లేదా మాదకద్రవ్యాలతో వ్యసనాలకు అలవాటు పడి బానిసైనట్లయితే వారికి స్థానిక డి అడిక్షన్ సెంటర్లలో చేర్పించి బాగు చేయాలని సూచించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ గంజాయ్ పండించిన, గంజాయి వాడిన చట్టపరమైన కేసులు నమోదు చేపట్టడం జరుగుతుందని, దళారులు మాయమాటలు నమ్మి గంజాయి పండించడం చట్టరీత్యా నేరమని ప్రభుత్వ పరంగా వచ్చే లబ్ధిని కోల్పోతారని విషయాన్ని గమనించాలని సూచించారు. ముఖ్యంగా ఆదిలాబాద్ జిల్లా నందు గంజాయి నిర్మూలనకై పటిష్టమైన నిఘా వ్యవస్థ అమలులో ఉందని, ఆదిలాబాద్ గుండా ఎలాంటి గంజాయి రవాణా జరిగిన వెంటనే గంజాయిని స్వాధీన పరచుకొని, గాంజాయ్ తరలిస్తున్న వారిపై కేసులు నమోదు చేయబడతాయని తెలియజేశారు. గంజాయి రవాణాకు పాల్పడినట్లయితే చట్టపరమైన శిక్షలు తప్పవని హెచ్చరించారు. అదేవిధంగా పిల్లలకు 18 సంవత్సరములోపు ఉన్న వారికి నిషేధిత డ్రగ్స్ మెడికల్ షాపుల్లో ఇవ్వవద్దన్నారు. మద్యం షాపులను నందు మద్యాన్ని అందించకుండా చర్యలను తీసుకోవాలని తెలిపారు.

---

రోడ్డు ప్రమాదాల నివారణకు

# చర్యలు చేపట్టాలి

**ఆదిలాబాద్, మార్చి 6 (ప్రభాత సమాచారం)**

గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రోడ్డు సేఫ్టీపై సమావేశం నిర్వహించి మాట్లాడుతూ జిల్లాలోని రోడ్డు ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్స్ గుర్తించాలని, ఎక్కువగా ప్రమాదాలు జరిగే ప్రాంతాలలో నివారణ చర్యలు చేపట్టాలన్నారు. రంబుల్ స్టెప్స్, సూచిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు, స్పీడ్ లేజర్ గన్ ఏర్పాటు, డ్రంక్ అండ్ డ్రైవ్‌లు నిర్వహించి రోడ్డు ప్రమాదాలు జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి వివిధ రకాల చర్యలను చేపడుతూ ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జిల్లాలో ధనోరా (బి), ఏమయికుంట, పులిమడుగు, పెర్కగూడా, షాంపూర్, పొన్నారి, కుచులాపూర్, హస్నాపూర్(కొడద్), ఆదిలాబాద్ పట్టణంలో కలెక్టర్ చౌక్, గర్ల్స్ హై స్కూల్, రిమ్స్ , ఆర్టీసీ బస్ స్టాండ్, రామాయి, చందా, రాంనగర్ హనుమాన్ టెంపుల్, మావల బస్‌స్టాండ్, తిరుమల పెట్రోల్ పంప్, తదితర ప్రాంతాలలో పర్యవేక్షించాలన్నారు.



---

# పరీక్ష రాస్తూ పడిపోయిన విద్యార్థి



**ఆదిలాబాద్, మార్చి 6 (ప్రభాత సమాచారం)**

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర కళాశాలలో ఇంటర్ సెకండియర్ పరీక్ష రాస్తు న్న సిడం బాపూరావు అనే విద్యార్థి పరీక్ష రాస్తున్న సమయంలో బ్రీతింగ్ ప్రాబ్లం వచ్చి ఒక్కసారిగా పడిపోయాడు. ఇది గమనించిన ఇన్విజిలేటర్ వైద్య సిబ్బందికి తెలియజేశారు. వెంటనే వారు విద్యార్థిని అంబులెన్స్ ద్వారా ప్రభుత్వ రిమ్స్ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. వైద్యులు పరీక్షించి విద్యార్థికి ఆస్తమా ప్రాబ్లం ఉందని తెలియజేయడంతో చికిత్స అందించి ప్రస్తుతం ఎలాంటి ప్రాబ్లం లేదని వెల్లడించారు.కాగా జిల్లా కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో గల సాయి కృప ఒకేషనల్ కళాశాలకు చెందిన సీడం బాపూరావు నిర్మల్ ఖానాపూర్ కు చెందిన విద్యార్థి అని తెలిపారు.

---

# క్రీడా పారశాలలతో ఉజ్వల భవిష్యత్

## ఐటీడీఏ ఏపీఓ జనరల్ వసంత్ రావ్

**ఉట్నూర్, మార్చి 6 (ప్రభాత సమాచారం)**

క్రీడాపాఠశాలలో గిరిజన విద్యార్థులకు ఉజ్వల భవష్యత్ ఉంటుందనీ, గిరిజన విద్యార్థుల తల్లిదండ్రు లు తమ పిల్లలను క్రీడ పాఠశాలలో చేర్పించేందుకు ముం దుకు రావాలని ఐటీడీఏ ఏపీఓ జనరల్ వసంత్ రావ్ సూచించారు. గురువారం ఉట్నూర్ మండలంలోని కేబీ కాం ప్లెక్స్ స్పోర్ట్స్ గ్రౌండ్‌లో ఆదర్శ క్రీడా పాఠశాలల్లో ప్రవేశ ఎంపిక పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రారం భోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గిరిజన ఆదర్శ పాఠశాలల విద్యార్థులు భౌతిక స్థాయిలో పథకాలు సాధించడం అభినందనీయమన్నారు. చదువుతో పాటు క్రీడల్లో రాణించే వారికి అనేక అవకాశాలు లభిస్తున్నయన్నారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన బాయ్స్ కి ఈ నెల 10న కేబీ కాంప్లెక్స్ స్పోర్ట్స్ గ్రౌండ్‌లో, గర్ల్స్ కి 12న ఆసిఫాబాద్ లో గ్రౌండ్ లో జరిగే తుది ఎంపిక పోటీలు నిర్వహించబడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ట్రైబల్ స్పోర్ట్స్ ఆఫీసర్ పార్థ సారథి, ఏటీడిఓ క్రాంతి, పిడీలు హేమంత్, లక్ష్మన్, రవీందర్, శ్రీనివాస్, ప్రేమ్ సింగ్, మోహన్ సింగ్, తదితరులు ఉన్నారు.



---

ఘనంగా శబరి మాత

# విగ్రహ ప్రతిష్ఠాపన




**బాజార్‌హత్నూర్, మార్చి 6 (ప్రభాత సమాచారం)**

బజార్‌హత్నూర్ మండలంలోని గిర్నూర్ గ్రామంలో శబరి మాత, శివాలయ విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు మూడురోజులుగా ఘనంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. శబరి మాత ఆలయ విగ్రహ ప్రతిష్టాపనకు తన వంతుగా రూ.40 వేలను అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలందరూ భక్తి మార్గంలో నడవాలని సూచించారు. గిర్నూర్ గ్రామంలో అమ్మ వారి భక్తులు ఎక్కువగా కనిపిస్తున్నారని ఎంత భక్తి ఉంటే మూడు రోజుల నుంచి గ్రామమంత ఒకేచోట చేరి పూజలు నిర్వహించడం గొప్ప విషయమన్నారు. అనంతరం వీర బ్రహ్మేంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి ఎమ్మెల్యే హాజరై బంగారు తాళి, మెట్టెలు అందజేశారు.ఈ సందర్భంగా పల్లకి ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రాజారామ్, బోథ్ మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్, నాయకులు గజ్జయ్య, చిలుకూరి భూమన్న, సకేష్, రమణ, లక్ష్మన్, అరుణ్, శరత్, చైతన్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు.




---

# ఎల్‌ఆర్‌ఎస్‌కు దరఖాస్తు చేసుకొని రాయితీ పొందాలి

- మార్చి నెలాఖరులోపు చెల్లిస్తే 25 శాతం రిబేటు
- ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్, మార్చి 6 (ప్రభాత సమాచారం)**

2020 స్కీమ్ క్రింద ప్లాట్ల క్రమబద్ధీకరణ కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారుల కొరకు ప్రభుత్వం 25 శాతం రిబెట్‌తో కూడిన చెల్లింపు విధానాన్ని తెచ్చినందున ఎల్.ఆర్.ఎస్ క్రమబద్ధీకరణ ఫీజును మార్చి నెలాఖరు లోపు చెల్లిస్తే 25 శాతం రిబేటు వర్తిస్తుందని ఈ విషయాన్ని ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తుదారులకు వివరిస్తూ, రిబేట్ సదుపాయం సద్వినియోగం చేసుకునేలా చూడాలని గురువారం జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో లే అవుట్ యజమానులు, డెవలపర్స్, మున్సిపల్, పంచాయితి, రిజిస్ట్రేషన్, రెవెన్యు అధికారులతో జిల్లా పాలనాధికారి రాజర్షి షా అదనపు కలెక్టర్ శ్యామలా దేవితో కలిసి సమావేశం నిర్వహించి అభిప్రాయాలను సేకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అనధికార లేఅవుట్ క్రమబద్దికరణకు రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించిందని ఈ నెల 31 వ తేదీలోగా చేసుకుంటే 25 శాతం రాయితీ ఇస్తుందని జిల్లాలోని అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఎల్.ఆర్.ఎస్ 2020 క్రింద రాష్ట్ర వ్యాప్తంగా దరఖాస్తులు వచ్చాయని, గత సెప్టెంబర్ 2024లో జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం కొన్ని దరఖాస్తుల క్రమబద్ధీకరణ అయింది. ఎల్‌ఆర్‌ఎస్ ప్రక్రియను సులభతరం చేసేందుకు ప్రభుత్వం కొన్ని నూతన నిర్ణయాలు తీసుకుంది. ఎల్‌ఆర్‌ఎస్ ప్లాట్ రిజిస్ట్రేషన్ సమయంలో రుసుము చెల్లించి క్రమబద్ధీకరణ చేసుకోవచ్చని తెలిపారు. జిల్లాలో నాలుగు వేలకు పైగా మున్సిపల్, మూడు వేలకు పైగా గ్రామ పంచాయతీలకు ఫ్రీ ఇంటిమేషన్ ఇవ్వడం జరిగిందన్నారు. 26, ఆగస్టు 2020 సంవత్సరంలో అప్లికేషన్ చేసుకున్నవారు, పురపాలక, సంబంధిత కార్యాలయాల్లో సంప్రదించి తమ ప్లాటును రెగ్యులైజ్ చేసుకోగలరన్నారు. సబ్ రిజిస్టర్ ద్వారా నిర్ణీత నమూనాలో నూతన దరఖాస్తులు సేకరించి ఎల్‌ఆర్‌ఎస్ కోసం మున్సిపల్ శాఖకు వివరాలు పంపించి క్రమబద్ధీకరిస్తారన్నారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా క్రమబద్ధీకరణ చేసుకోవాలి. ఈ నెల 31 వ తేదీ వరకు ప్రభుత్వం అందించిన అవకాశాన్ని వినియోగించుకొని 25% రాయితీ పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో వినోద్ కుమార్, మున్సిపల్ కమిషనర్ సీవియన్ రాజు, ఫణీంద్ర, తదితరులు ఉన్నారు.

---

# లారీ బోల్తా తప్పిన ప్రమాదం

**ముథోల్, మార్చి 6 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లా బాసర ట్రిబుల్ ఐటీ సమీపంలో గురువారం ఉదయం 3 గంటలకు శనగల లోడుతో వెళ్తున్న లారీ టైర్ పేలిపోవడంతో ప్రమాదం సంభవించింది. ఈ లారీ మధ్యప్రదేశ్ నుండి మద్రాస్‌కు శనగలు తీసుకెళ్తున్న సందర్భంలో ఈ ఘటన చోటు చేసుకున్నట్టు స్థానికులు పేర్కొన్నారు. లారీ కల్వర్టుపై పడిపోవడంతో డ్రైవర్, క్లీనర్‌కు ప్రమాదం తప్పింది.

# 21 నుంచి పదవ తరగతి పరీక్షలు

**జిల్లాలో 52 పరీక్షా కేంద్రాల ఏర్పాటు - ఏర్పాట్లపై అధికారులతో కలెక్టర్ రాజర్షి షా సమీక్షా సమావేశం**



**ఆదిలాబాద్, మార్చి 6 (ప్రభాత సమాచారం)**
గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన చీఫ్ సూపరింటెండెంట్‌లు, డిపార్టుమెంటు అధికారులు, తదితరులు సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 వరకు ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12-30 వరకు పదవ తరగతి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పరీక్ష హాలులోకి సెల్ ఫోన్లను ఎలక్ట్రానిక్ గూడ్స్, గడియారాలు, తదితర పరికరాలు అనుమతించబడవని స్పష్టం చేశారు. పదవ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించడంలో చీఫ్ సూపరింటెండెంట్లు ప్రధాన బాధ్యత వహించాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 52 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, వాటిలో మొత్తం 10106 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవనున్నట్లు తెలిపారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రశ్న పత్రాలను భద్రపరిచేందుకు 14 కేంద్రాలలో పోలింగ్ స్టేషన్లు ఏర్పాట్లు, పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించి గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందనీ తెలిపారు. కేంద్రం వద్ద అత్యవసర మందులు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ఆశా వర్కర్ ఏఎన్ఎంలను, సిబ్బంది అందుబాటులో ఉంచాలని, పరీక్ష సమయాలను దృష్టిలో పెట్టుకొని బస్సులను నడిపించాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులు సరైన సమయంలో పరీక్ష కేంద్రాలకు చేరుకునే విధంగా బస్సులు నడపాలని సూచించారు. ఎప్పటికప్పుడు





పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసేందుకు వీలుగా ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్లను నియమించినట్లు కలెక్టర్ తెలపారు. మాస్ కాపీయింగ్ జరగకుండా ఇన్విజిలేటర్లు, చీఫ్ సూపరింటెండెంట్‌లు చూడాలన్నారు. ప్రతీ పరీక్ష కేంద్రంలో మహిళా కానిస్టేబుల్ తప్పనిసరిగా ఉండేలా చూసుకోవాలని, అధికారులందరూ సమన్వయంతో పరీక్షలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.

## ఉపాధ్యాయుడిపై ఫిర్యాదు

**మంచిర్యాల, మార్చి 6 (ప్రభాత సమాచారం)**
జిల్లా కేంద్రంలోని సాయికుంట ప్రభుత్వ గురుకుల బాలికల ఆశ్రమ పాఠశాలలో పనిచేసే ఉపా ధ్యాయుడు శ్రీనివాస్ అదే పాఠశాలలో పనిచేసే ఓ మహిళ ఉద్యోగినిపై దాడి చేసి గాయపరిచిన సంఘటన గురువారం వెలుగు చూసింది. వివరాలిలా ఉన్నాయి. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ గురుకుల బాలికల పాఠశా లలో తరచూ లైంగిక వేధింపులకు గురిచేశావాడని, గతంలోనూ వేధింపులకు గురిచేయగా ఆ ఉపాధ్యాయునికి దేహశుద్ధి చేసినట్లు తెలుస్తోంది. ఉపాధ్యాయుడిపై రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

## మిషన్ భగీరత గుంతలు పూడ్చివేత

**సిరికొండ, మార్చి 6 (ప్రభాత సమాచారం)**
సిరికొండ మండల కేంద్రం నుంచి వాయిపేట్ గ్రామానికి వెళ్లే రోడ్డు మార్గంలో ప్రధాన రహదారిపై మిషన్ భగీరథ పైప్ లైన్ కోసం గుంత తవ్వారు. అనంతరం సిబ్బంది దాన్ని మూయకుండా వెళ్లిపోయారు. గమనించిన బీఆర్ఎస్ నాయకుడు ఓరుగంటి పెంటన్న వెంటనే జేసీబీ ద్వారా గుంతను పూడ్చివేసి వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చేశారు. దీంతో ప్రయాణికులు హర్షం వ్యక్తం చేశారు.



# తాగునీటి సమస్యను పరిష్కరించండి

- **బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌కు గ్రామస్థుల వినతి**
- **త్వరలో గ్రామంలో పర్యటిస్తానన్న ఎమ్మెల్యే**

**తాంసి, మార్చి 6 (ప్రభాత సమాచారం)**
గ్రామంలో నెలకొన్న తాగునీటి ఎద్దడిని పరిష్కరించాలని తాంసి మండలం లీంగూడ గ్రామస్థులు గురువారం ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. గత కొంత కాలంగా తాగునీటి కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం గ్రామంలో ఉన్న రెండు బోర్లు నీటి అవసరాలను తీర్చలేకపోతున్నాయని పేర్కొన్నారు. వేసవి సమీపిస్తున్న తరుణంలో ఈ సమస్య మరింత తీవ్రతరం అవుతుందని వివరించారు. పాత బోర్లు పూర్తిగా పొడిగా మారటంతో తాగునీటి కోసం ప్రజలు గ్రామం బయట ఉన్న బావిపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. నీటి సరఫరా మెరుగుపరిచేందుకు గ్రామంలో కొత్త బోర్లు వేయించాలని కోరారు. గ్రామ శివారులో ఉన్న బావి నుంచి గ్రామానికి పైప్‌లైన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. తాగునీటి ఎద్దడి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని



ఎమ్మెల్యేను కోరారు. గ్రామస్థుల వినతిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ త్వరలోనే తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సంబంధిత అధికారులను గ్రామానికి పంపి, నీటి వనరులు అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం తగిన నిధులను కేటాయించేలా చర్యలు తీసుకుంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మాజీ సర్పంచ్ స్వప్న రత్న ప్రకాష్ శంభు, లక్ష్మణ్, భీం రావ్, సంజీవ్, గ్రామానికి చెందిన పెద్దలు పాల్గొన్నారు.

## బెజ్జూర్‌లో యువకుడి అదృశ్యం



**బెజ్జూర్, మార్చి 6 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రానికి చెందిన గంగాధరి తిరుపతి అనే వ్యక్తి అదృశ్యమైనట్లు ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు. గతనెల 22న గంగాధర్ తిరుపతి ఇంటి నుంచి బయ టకు వెళ్లి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు బంధువుల ఇండ్లలో, చు ట్టుపక్కల గ్రామాల్లో గా లింపు చర్యలు చేపట్టినప్ప టికీ దొరకపోవడంతో గురువారం బెజ్జూర్ పోలీస్ స్టేషన్‌లో తిరుపతి భార్యగంగాధర దేవక్క ఫిర్యాదు చేసింది. ర్యాదు మేరకు అదృశ్యమైనట్లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తు న్నట్లు ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు.



## ట్రాక్టర్ అదుపు తప్పి యువకుడి మృతి

**ఇంద్రవెల్లి, మార్చి 6 (ప్రభాత సమాచారం)**
ట్రాక్టర్ అదుపుతప్పి యువకుడు దుర్మరణం చెందిన సంఘటన, ఇంద్రవెల్లి మండలంలోని హార్కపూర్ గ్రామ సమీపంలో చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై దుబ్బాక సునీల్ తెలిపిన వివరాల ప్రకారం ఇంద్రవెల్లి మండల కేంద్రానికి చెందిన వినోద్ (30),జల్పట్ పులాజీ (23) ఇద్దరు కలసి గురువారం ఇంద్రవెల్లి నుండి ట్రా క్టర్ ట్రాలీలో మొక్కలను దశ్నపూర్ కి తీసుకెళ్తున్న క్రమంలో డ్రైవర్ నిర్లక్ష్యంతో ట్రాక్టర్ హార్కపూర్ గ్రామ సమీపంలో అదుపు తప్పి పక్కన ఉన్న గుంతలో పడిపోయింది. ఈ ప్రమాదంలో ట్రాక్టర్ నడుపు తున్న డ్రైవర్ అక్కడికక్కడే ఆయన మరణించారు. స్థాని కులు పోలీసులకు సమాచారం అందించగా ఘటన స్థలానికి చేరుకున్న ఎస్సై జేసిబి సాయంతో ట్రాక్టర్ నితొ లగించి మృతి దేహాన్ని బయటికీతీసి పోస్టుమార్టానికి తరలించినట్లు తెలిపారు. మృతుని భార్య జల్పత్ లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## మహిళా పోలీసులకు సముచిత స్థానం

**ముథోల్, మార్చి 6 (ప్రభాత సమాచారం)**
మహిళా పోలీస్ సిబ్బందికి సోముచిత స్థానం కల్పించడం జరుగుతుందని సీఐ మల్లేష్ అన్నారు. గురువారం ముథోల్ పోలీస్ స్టేషన్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో భాగంగా ఎస్పీ జానకి షర్మిల మహిళా పోలీసులకు అదనపు బాధ్యతలు అప్పగించారు. పురుషులతో సమానంగా 100 డయల్ పెట్రో కార్ విధులతో మహిళా పోలీసుల ఆనందం వ్యక్తం చేశారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుంటారని నిరూపించడానికి విధులను అప్పగించారని పేర్కొన్నారు.



## తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం

**రేవంత్ రెడ్డి మాటల మాంత్రికుడు - సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు**

**కాగజ్‌నగర్, మార్చి 6 (ప్రభాత సమాచారం)**
రాష్ట్రంలో రేవంత్ రెడ్డి మాటలు గారెడితో అధికారులకు వచ్చారని, మోసపూరిత రాజకీయాలు చేస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నాడని బీజేపీ రాష్ట్ర నాయకులు చీకోటి ప్రవీణ్, సిర్పూర్ కాగజ్ నగర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబులు ధ్వజమెత్తారు. బీజేపీ రాష్ట్ర నాయకులు సన్నె ఉదయ ప్రతాప్ ఇంట్లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాలే కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని మాయ మాటలతో అధికారంలోకి వచ్చే ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారన్నారు. జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా కూడా అభివృద్ధి అడుగు కూడా ముందుకు వేయడం లేదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నా కూడా 42 నియోజకవర్గాల్లో బీజేపీ 2 ఎమ్మెల్సీ స్థానాలు గెలుచుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. దేశ ప్రజలంతా బీజేపీ వైపు చూస్తున్నారన్నారు. రాష్ట్రంలో కూడా డబల్ ఇంజన్ సర్కార్ ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. స్కాంల కాంగ్రెస్ ను ఇంటికి పంపేందుకు రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. రాష్ట్రంలో రిటైర్డ్ ఉద్యోగులకు పిఎఫ్ ఇవ్వడంలో, రైతుబంధు ఇవ్వడంలో నిధులు లేవంటూ నీరసంగా చెబుతూ మాటల గారడీ చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో బీజేపీ ప్రత్యామ్నాయ శక్తిగా ఎదుగుతుందని, ప్రజలంతా బీజేపీ కోసం ఎదురు చూస్తున్నారన్నారు. రెండు ఎమ్మెల్సీ స్థానాల గెలుపులో కార్యకర్తల కృషి ఎంతో ఉందని ప్రతి కార్యకర్త కూడా అలా కష్టపడితే రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. రాష్ట్రంలో రెండు ఎమ్మెల్సీ స్థానాల గెలుపు కాంగ్రెస్‌కు చెంపపెట్టు లాంటిదన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు దేవకి వాసుదేవరావు, నున్న రవికుమార్, డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు, డాక్టర్ శీలం పాపారావు, నకిరేకంటే వీరభద్రం, లక్ష్మీనారాయణ గుప్తా, మంద సరస్వతి, మేకల నాగేందర్, తదితరులు ఉన్నారు.





■ తగ్గుతున్న భూసారం.. భవిష్యత్తు అంధకారం ■ నిర్జీవంగా మారుతున్న పంట భూములు, సహజత్వాన్ని కోల్పోతున్న పుడమి తల్లి
■ కలుషితమవుతున్న భూములు, కష్టంగా మారిన సాగు ■ నీటి కొరత, అధిక వినియోగం ■ అధిక రసాయనిక ఎరువుల వినియోగం

■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

**మనిషి అభివృద్ధి పేరిట ప్రకృతిని మితిమీరి వినియోగం చేస్తున్న కొద్దీ భూమి సహజ స్వరూపం మారిపోతోంది, వ్యవసాయానికి కీలకమైన భూసారం రోజురోజుకూ తగ్గిపోతోంది, ఒకప్పుడు ఎంతో సారవంతంగా, అన్నీ రకాల పంటలు పండించేందుకు వీలుగా ఉండే భూమి ఇప్పుడు నిస్సారంగా, పోషకాల లోపంతో తన సహజత్వాన్ని కోల్పోతుంది.** మన పూర్వీకులు ఎటువంటి ఎరువులు, పురుగులు మందులు వాడకుండానే అన్నీ రకాల పంటలను భూమిలోని సహజ పోషకాలు, సూక్ష్మ జీవుల సహాయంతోనే పండించే వారు, అలాంటి వారు ఎటువంటి అనారోగ్య సమస్యలు లేకుండా చాలా సంవత్సరాల పాటు సంతోషకరమైన జీవితాన్నీ గడిపేవారు, కానీ పెరుగుతున్న జనాభాకు తగినంత ఆహార లభ్యత కొరకు హరిత విప్లవం తరువాత, హైబ్రిడ్ వంగడాలు రావడం విరివిగా రసాయన ఎరువులు, పురుగుమందుల వాడకం పెరగడం వలన నేల ఆరోగ్య స్థితి పూర్తిగా దెబ్బతిన్నది, అలాగే నానాటికి సాగు విధానాలు పూర్తిగా మారిపోయి భూమిని నిస్సారంగా మారుస్తున్నాయి.

# క్షీణిస్తున్న భూసారం

# క్షోభిస్తున్న భూమాత

భూసారం అనేది మట్టిలో ఉండే పోషకాలు, ఖనిజ పదార్థాలు, సూక్ష్మజీవుల సమతుల్య సమూహం. ఇవి పంటల పెరుగుదలకు, భూమి జీవశక్తిని నిలిపి ఉంచేందుకు కీలకం. మట్టిలో నత్రజని, భాస్వరం, పొటాషియం, సేంద్రీయ పదార్థాలు, సూక్ష్మజీవులు ఉండటం వల్లనే పంటలు ఆరోగ్యంగా వుండడం అధిక దిగుబడులు సాధించడం జరుగుతోంది. భూమి సారం కోల్పోతే, పంటల పెరుగుదల మందగిస్తుంది, భవిష్యత్తులో ఆహార సంక్షోభం, పర్యావరణ అసమతుల్యత ఏర్పడే ప్రమాదం ఉంది.

**భూసారం క్షీణించడానికి గల ప్రధాన కారణాలు...**

వ్యవసాయంలో యాంత్రికరణ, పారిశ్రామికీకరణ ప్రారంభించినప్పటి నుండి, ప్రపంచమంతటా నేలలోని సేంద్రీయ పదార్థం గణనీయంగా తగ్గింది. ఏనేల అయినా వ్యవసాయానికి పనికొచ్చేదిగా ఉండాలంటే, అందులో కనీసం 3 నుండి 6% వరకు సేంద్రీయ పదార్థం ఉండాలి, కానీ ప్రపంచంలోని అనేక ప్రాంతాలలో, ఇది 1% కంటే తక్కువగా ఉంది. భారతదేశంలోని 62% మట్టిలో సేంద్రీయ పదార్థం 0.5% కంటే తక్కువగా ఉంది.

**ఇది ఇలా ఎందుకు జరిగింది?**

మనం ఒక టన్ను పంట పండించాము అంటే, దానర్థం మనం నేల పైపొరలోని ఒక టన్ను మట్టిని తీసేశాము అని. మరి దాన్ని తిరిగి బర్తీ చేయడం ఎలా? పంట భూముల్లో జంతువులు, చెట్లు ఉన్నప్పుడు సహజంగానే అది తిరిగి భర్తీ అయ్యేది, ఎందుకంటే సేంద్రీయ సారాన్ని మట్టిలోకి తిరిగి చేర్చే ఏకైక మార్గం, చెట్ల నుండి వచ్చే పచ్చని చెత్త ఇంకా జంతువుల వ్యర్థాలు.

**అధిక రసాయనిక ఎరువుల వినియోగం...**

విరివిగా యూరియా, డీఏపీ, పొటాష్ వంటి రసాయన ఎరువుల వినియోగం వల్ల మట్టిలో సహజ పోషక విలువలు తగ్గిపోతాయి, దీర్ఘకాలంలో సూక్ష్మజీవులు నశించి, భూసారం క్షీణతకు లోనవు తుంది, అలాగే మితిమీరిన పురుగు మందులు, కలుపు మందుల వాడడం కూడా భూమిలోనే సూక్ష్మ జీవుల నాశనాకి కారణం అవుతుంది, ఇది జీవుల ఆరోగ్యంపై కూడా తీవ్ర ప్రభావాన్ని చూపిస్తుంది.

**అతిగా సాగు చేయడం, పంట మార్పిడి చేయక పొవడం...**

భూమికి విశ్రాంతి లేకపోవడం, నిరంతరం సాగుచేయడం, ఒకటే రకం పంటను ఎక్కవ సాగుచేయడం వల్ల భూమిలొ పోషక విలువలు తగ్గడం, సూక్ష్మ జీవులు నశించడం వంటివి జరిగి భూసారం పూర్తిగా క్షీణించడం జరుగుతోంది.

**అటవీ వినాశనం...**

అడవులు మట్టిని కాపాడే సహజ రక్షక ప్రాకృతిక వ్యవస్థల



అడవులను నరికివేయడం వల్ల భూమి పై పొరల క్షీణత పెరిగి, వరదల సమయంలో భూమి కోతకు గురి అయి సహజ పోషకాలను భూమి కోల్పోతుంది.

**నీటి కొరత, అధిక నీటి వినియోగం...**

పొదుపుగా నీటిని వాడకపోతే, భూమి తేమ కోల్పోయి పీచుబారిపోతుంది, భూగర్భజలాలు తగ్గిపోతే పంటల పెరుగుదలపై తీవ్ర ప్రభావం పడుతుంది.

**పరిశ్రమల కాలుష్యం...**

రసాయనాలతో కలుషితమైన వ్యర్థాలు భూమిలో చేరడం వల్ల పండ్లలో, కూరగాయల్లో విషతత్వం పెరుగుతుంది,ఇది భూమిని సారరహితంగా, విషపూరితంగా మార్చేస్తుంది.

**భూసారం తగ్గడం వల్ల కలిగే దుష్పలితాలు..**

పంటల దిగుబడి తగ్గిపోవడం, భూమిలో సారం తగ్గితే, పంటలు ఎదుగుదల ఆశించినంతగా వుండదు, దిగుబడులు తగ్గుతాయి, ఆహార సంక్షోభం ఏర్పడే అవకాశం ఉంది.

**మానవ ఆరోగ్యంపై జీవుల మనుగడపై ప్రభావం...**

భారతదేశంలో పండించే కూరగాయల్లో పోషక విలువలు గత 25సంబీ లలో 30%పడిపోయాయి, ప్రపంచంలో చాలా చోట్ల వైద్యాలు మాంసాహారం నుంచి శాకాహారం వైపు మళ్లిస్తుంటే మన దేశంలో మాత్రం చాలా మంది శాకాహారం నుంచి మాంసాహారం వైపు ప్రోత్సహిస్తున్నారు దానికి కారణం, పంటల ద్వారా లభించే ఆహార పదార్థాలలో పోషకాలు లోపించడం, తద్వారా మనం తీసుకునే ఆహారంలో పోషక విలువలు వుండక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్థాయి, దీని ప్రభావంగా పోషకాహార లోపం, రక్తహీనత, రోగనిరోధక శక్తి తగ్గిపోవడం వంటివి జరుగుతాయి, 3సంబీ కంటే తక్కువ వయస్సు వున్న భారతీయ పిల్లల్లో 70%మంది రక్త హీనతతో ఉన్నారంటే పరిస్థితి ఎలా వుందో అర్థం చేసుకోవచ్చు. మట్టిలో జీవ ద్రవ్య పదార్థం గత 50ఏళ్లలో 80% తగ్గింది ఇది ఇలాగే కొనసాగితే ఈ శతాబ్దం చివరికల్లా భూమి పొరపై 80%పురుగుల, కీటకాలు నశించిపోతాయి , భూమిపై పురుగుల, సూక్ష్మజీవులు, కీటకాలు నశించన మరుక్షణం మనిషి మనుగడ కూడా ప్రశ్నార్థకంగా మారుతోంది ,భూమి మీద 80% జీవులు భూమిపై 39అంగుళాల మట్టిపై మాత్రమే జీవిస్తాయి ఇది భూమి మీద ఉన్న మట్టి సగటు లోతు, మట్టిలో సారం తగ్గేకొద్ది క్షిణత భయంకరంగా వుంటుందీ

**పర్యావరణ అసమతుల్యత...**

భూమి పోషకాలను కోల్పోతే, పొలాలు , చెట్లు ఎండిపోతాయి, భూమిపై పచ్చదనం క్షీణిస్తుంది,జీవ వైవిధ్యం దెబ్బ తింటుంది ఫలితంగా వాతావరణ మార్పులు వేగంగా జరిగి పర్యావరణ అసమతుల్యతలు ఏర్పడతాయి

**జీవ వైవిధ్యం నష్టం...**

భూమిలో ఉండే సూక్ష్మజీవులు, పురుగులు, కీటకాలు సమతుల్యత కోల్పోతాయి,ఇది వ్యవసాయ భవిష్యత్తుపై ప్రభావం చూపిస్తుంది. వరదలు, కరువులు వంటి వాటికి దారి తీస్తుంది. ఎక్కడైనా విపరీతమీ మైన వరదలు సంభవించినప్పుడు మూడు నెలలు తిరగక ముందే అక్కడ కరువు వస్తుంది , వర్షపు నీరే నీటికి ఆధారం, చెరువులు, కాల్వలు, నదులు, మొదలైనవి నీటి గమ్యస్థానలే కానీ నీటిని సృష్టించేవి కావు వర్షాలు పడినప్పుడు నీరు భూమి కింది పొరలలో చేరి భూగర్భ జలాలు పెంచే విధంగా వుండాలి కానీ భూమి పొరల్లో సారం లేక పూడిక వలన నీరు నేల పైనే ప్రవహించి వాటి గమ్య స్థానాలకు చేరుతుంది, నేలపై వున్న సారవంతమైనమట్టి అంతా కొట్టుకుపోయి నదులు, సముద్రాలలో చేరుతుంది, భూములు మైదానాలలా మారుతున్నాయి, పోషకాలు లేని భూమి నీటిని నిల్వ ఉంచలేకపోతుంది, దీని వల్ల నీటి కొరత మరింత తీవ్రమవుతుంది.

**భూసారాన్ని పెంచే కొన్ని మార్గాలు...**

సేంద్రియ వ్యవసాయం, రసాయనాలను తగ్గించి జీవన ఎరువులు(ట్రైకోడర్మ, మైకొ రైజా, సుడోమొనాస్, అజటొబాక్టర్ వంటివి) సేంద్రీయ ఎరువులు, పచ్చి రొట్టె ఎరువులు(గోమూత్రం, కంపోస్ట్, వర్మీ కంపోస్ట్, పిల్లిపేసర, జనుము వంటివీ) వాడడం ద్వారా భూమిలో సూక్ష్మజీవులు పెరిగి, సేంద్రీయ పదార్థం వృద్ధి చెంది భూమి సారవంతమవుతుంది. రసాయన ఎరువులు, పురుగుమందుల మందుల వాడకాన్ని తగ్గించి సహజ వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించడం ద్వారానే నేలను సారవంతంగా మార్చగలము.

**పంట మార్పిడి విధానాలు...**

పంటల మార్పిడి (క్రాప్ రొటేషన్) ద్వారా భూమిలో ఒకే రకమైన పంటను ఏళ్ల తరబడి సాగు చేయకుండా పంటల మార్పిడి ద్వారా వివిధ పంటలను సాగుచేయడం వలన నేలలో పోషక విలువలు పెరుగుతాయి, సూక్ష్మ జీవులు వృద్ధి చెందుతాయి, నేల ద్వార సంక్రమించే రోగాలు, చీడ పీడల ప్రబావం తగ్గుతుంది అలాగె క్రాప్ హాలిడేస్ కూడా, భూసారం పునరుద్ధరణకు సహాయపడుతుంది..

**అటవీ ప్రాంతాలను పరిరక్షించడం...**

చెట్ల పెంపకాన్ని ప్రోత్సహించడం ద్వారా భూసారం నిల్వ ఉంచవచ్చు,మట్టి క్షీణతను అడ్డుకోవడం ద్వారా పర్యావరణాన్ని రక్షించవచ్చు.

**నీటి సద్వినియోగం...**

డ్రిప్ ఇరిగేషన్, మైక్రో ఇరిగేషన్ ద్వారా నీటి వినియోగాన్ని సమతుల్యం చేయాలి, భూమిలో తేమను కాపాడేందుకు ముల్చింగ్ విధానం ఉపయోగించాలి.

**వ్యవసాయ విధానాలను పునరుద్ధరించాలి...**

ప్రభుత్వాలు,రైతు సంఘాలు, శాస్త్రవేత్తలు కలసికట్టుగా భూసార సంరక్షణ విధానాలు రూపొందించాలి. భూసార పరీక్షలపై రైతులకు అవగహన కల్పించి , అవసరమైన మోతాదులోనే ఎరువుల వాడకాన్ని ప్రోత్సహించడం ద్వారా భూ సారన్ని కాపాడవచ్చు. పెరుగుతున్న జనాభాకు సరిపడ ఆహార ఉత్పత్తి జరగాలంటే వున్న భూమినే సారవంతంగా మార్చి వినియోగించాలి. మట్టిలో సూక్ష్మ జీవుల మనుగడ వుంటేనే భూమి సజీవంగా వుంటుందనే విషయాన్ని అందరూ గ్రహించి భూసారాన్ని కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సారం లేని నిర్జీవమైన భూమి భవిష్యత్తు తరాల ఉనికిని ప్రశ్నార్థకం చేస్తోంది. భూమి అనేది సమస్త కోటికి జీవనాధారం,కానీ భూమి నిస్సారం అవుతున్నా కొద్దీ మన భవిష్యత్తు ప్రమాదంలో పడుతోంది. భూమిలో సారం లేకపోతే ఆహారం లేదు, ఆరోగ్యం లేదు చివరికి జీవితమే లేదు. కాబట్టి, ఇప్పుడే అందరం భూసార సంరక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.. అన్నిటికీ జీవనాధారం భూమి, ఆరోగ్యకరమైన, సారవంతమైన భూమిని భావి తరాలకు అందిస్తేనే అందమైన, ఆరోగ్యకరమైన భారతాన్ని నిర్మించుకోగలగుతాం లేదంటే భవిష్యత్తు చాలా భయంకరంగా ఉంటుంది

**మట్టిలో జీవం వుంటేనే మనిషికి జీవితం ఉంటుంది**

'భూమిలో సారం ఉంటేనే సమస్త జీవరాశికి మనుగడ ఉంటుంది.

జి.అజయ్ కుమార్,
వ్యవసాయ నిపుణులు






దిల్ రాజు

# పైరసీ వల్ల నష్టపోతున్నాం

సినిమా పైరసీకి గురైతే నిర్మాత తీవ్రంగా నష్టపోతుండగా.. హీరోలు, ఇతర ఆర్టిస్టులు మాత్రం తమకేమిటన్నట్లు వ్యవహరిస్తున్నారని ప్రముఖ నిర్మాత దిల్ రాజు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ ధోరణి సరికాదని అభిప్రాయపడ్డారు. సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు రీ రిలీజ్ సందర్భంగా దిల్ రాజు బుధవారం మీడియాతో మాట్లాడారు. సినిమా ఇండస్ట్రీని పైరసీ సమస్య తీవ్రంగా వేధిస్తోందని చెప్పారు. సినిమా పైరసీకి గురైతే నిర్మాత మాత్రమే నష్టపోతున్నాడని, హీరోలు సేఫ్ గా ఉంటున్నారని విమర్శించారు. నిర్మాత కష్టాన్ని పట్టించుకోకుండా తదుపరి ప్రాజెక్టులో బిజీగా మారిపోతున్నారన్నారు. నిర్మాత నష్టపోతే మాకేంటనే ధోరణి సరికాదని, తమ వరకు వస్తే కానీ నొప్పి తెలియదని అన్నారు. త్వరలోనే ఈ విషయంపైనా మీటింగ్ పెట్టుకుంటామని నిర్మాత దిల్ రాజు చెప్పారు. నిర్మాతగా, డిస్ట్రిబ్యూటర్ గానే కాకుండా తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్(టీఎఫ్‌డీసీ) ఛైర్మన్‌గా పైరసీపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడంపై దృష్టిసారించినట్లు దిల్ రాజు వెల్లడించారు. ఈ విషయంపై ప్రభుత్వానికి త్వరలో లేఖ రాయనున్నట్లు దిల్ రాజు వివరించారు.

# మళ్లీ ప్రేమలో పడాలని లేదు

స్టార్ హీరోయిన్ సమంత.. నాగ చైతన్య నుంచి విడిపోయి ఒంటరిగా గడుపుతున్న సమయంలో మయోసైటిస్ వ్యాధి బారిన పడింది. తన ఆరోగ్యం కోసం ఎంతో పోరాడిన సామ్ ఆ వ్యాధిని జయించి సాధారణ స్థితికి వచ్చింది. ప్రస్తుతం ఆమె తన సినీ కెరీర్ పై పూర్తి స్థాయిలో దృష్టి సారించింది. మరో వైపు సమంత మరోసారి ప్రేమలో పడిందనే వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో సమంత ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, జీవితంలో మళ్లీ ప్రేమలో పడాలని ఎప్పుడూ ఆలోచించలేదని చెప్పింది. ప్రేమ గురించి చర్చించాలని కూడా తనకు లేదని తెలిపింది. ప్రేమ అనేది తన వ్యక్తిగత విషయమని, దాన్ని వ్యక్తిగతంగానే ఉంచుతానని చెప్పింది. సమంత చెప్పినదాన్ని బట్టి చూస్తే.. మరోసారి ప్రేమలో పడాలనే ఉద్దేశం ఆమెకు లేదనే విషయం స్పష్టమవుతోంది.


సమంత

# నన్ను అలా పిలవకండి

లేడీ సూపర్ స్టార్ నయనతార 'లక్ష్మి' సినిమాతో టాలీవుడ్ ప్రేక్షకులకు పరిచయం అయింది. లేడీ ఓరియెంటెడ్ సినిమాలు చేస్తూ స్టార్ హీరోయిన్‌గా రాణిస్తుంది. అయితే ఈ భామ రీసెంట్‌గా 'జవాన్' మూవీతో బాలీవుడ్ ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చింది. ప్రస్తుతం ఈ అమ్మడు రాకింగ్ స్టార్ యష్ నటిస్తున్న 'టాక్సిక్' మూవీలో నటిస్తుంది. యష్ కు అక్కగా ఈ బ్యూటీ అలరించనుంది. ఇక ఈ ముద్దుగుమ్మ పర్సనల్ లైఫ్ విషయానికి వస్తే.. కెరీర్ పీక్స్‌లో ఉన్నప్పుడే డైరెక్టర్ విగ్నేష్ శివన్ తో ప్రేమలో పడి పెళ్లి కూడా చేసుకుంది. నిత్యం సోషల్ మీడియాలో యాక్టీవ్ గా ఉంటూ తన వ్యక్తిగత విషయాలను పంచుకుంటూ అభిమానులకు దగ్గరవుతూ ఉంటుంది. ఈ క్రమంలో ఈ భామ పోస్ట్ నెట్టింట వైరల్ అవుతోంది. తాజాగా నయనతార ఎక్స్ వేదికగా ఓ ఎమోషనల్ పోస్ట్ పెట్టింది. 'మీరు చూపే అభిమానికి కృతజ్ఞురాలిని. నా జీవితం తెరిచిన పుస్తకం. నా సక్సెస్‌లో, కష్ట సమయంలో మీరు అండగా ఉన్నారు. మీరెంతో ప్రేమతో ఇచ్చిన లేడీ సూపర్ స్టార్ బిరుదుకు నేను ఋణపడి ఉంటా. కానీ నయనతార అని పిలిస్తేనే నాకు ఆనందం. లేడీ సూపర్ స్టార్ లాంటి బిరుదులు వెలకట్టలేనివి. అయితే, వాటివల్ల కంఫర్ట్‌గా ఉండలేని పరిస్థితి కూడా ఉంటుంది. సినిమా మనందరినీ ఐక్యంగా ఉంచుతుంది. దాన్ని ఎప్పుడూ సెలబ్రేట్ చేసుకుందాం' అని నోట్‌లో రాసుకొచ్చింది. ప్రస్తుతం ఈ బ్యూటీ పోస్ట్ నెట్టింట వైరల్‌గా మారింది.




# సంతాన ప్రాప్తిరస్తు టీజర్ రిలీజ్

హీరోయిన్ చాందిని చౌదరి, విక్రాంత్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న మూవీ 'సంతాన ప్రాప్తిరస్తు'. సంజీవ్ రెడ్డి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాను..మధుర ఎంటర్‌టైన్‌మెంట్, నిర్వి ఆర్ట్స్ బ్యానర్స్ పై మధుర శ్రీధర్ రెడ్డి , నిర్వి హరిప్రసాద్ రెడ్డిలు నిర్మిస్తున్నారు. కాగా ఈ చిత్రానికి సునీల్ కశ్యప్ సంగీతాన్ని అందిస్తున్నారు. ఇక స్టార్ కమెడియన్ వెన్నెల కిషోర్ , అభినవ్ గోమతం, జీవన్ కుమార్, తరుణ్ భాస్కర్ , తాగుబోతు రమేశ్ లు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ క్రమంలో తాజాగా ఈ చిత్ర టీజర్ ను విడుదల చేశారు మేకర్స్. ఇక ట్రైలర్ పూర్తి కామెడీ ఎంటర్‌టైనర్‌గా కనిపిస్తోంది. టీజర్‌ను గమనించినట్లయితే.. వీర్యకణాల సంఖ్య తక్కువగా ఉన్న ఓ యువకుడు తన భార్యను గర్భవతిని చేయడానికి కష్టపడుతున్న కథలా అనిపిస్తోంది. 100 రోజుల్లో గర్భవతిని చేయాలనే కండిషన్ పెట్టగా.. ఆ టైమ్‌లోగా అతడి భార్య గర్భవతి అయిందా లేదా అనే కథాంశంతో తెరకెక్కినట్లుగా కనిపిస్తోంది. ప్రస్తుతం ఈ టీజర్ సూపర్ ఫన్ అండ్ ఎంటర్‌టైనర్‌గా సోషల్ మీడియాలో దూసుకుపోతుంది.

# మార్కో సినిమాని బ్యాన్ చేయండి

మార్కో సినిమాను బ్యాన్ చేయాలంటూ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ కేంద్రానికి లేఖ రాసినట్లు తెలుస్తుంది. మలయాళీ నటుడు ఉన్ని ముకుందన్ ప్రధాన పాత్రలో నటించిన రీసెంట్ బ్లాక్ బస్టర్ మార్కో . హనీఫ్ అదేని ఈ సినిమాకు దర్శకత్వం వహించగా.. యాక్షన్ జానర్‌లో ఈ సినిమా వచ్చింది. డిసెంబర్ 20న మలయాళంలో విడుదలైన ఈ చిత్రం బ్లాక్ బస్టర్ టాక్ తెచ్చుకోవడమే కాకుండా.. బాక్సాఫీస్ వద్ద దాదాపు రూ.100 కోట్ల వసూళ్లను రాబట్టింది. సినిమాలో మితిమీరిన వయొలెన్స్ ఉన్నా కూడా ప్రేక్షకులను ఆకట్టుకుంది ఈ చిత్రం. అయితే ఈ సినిమాను బ్యాన్ చేయాలంటూ సెన్సార్ బోర్డు కేంద్రానికి లేఖ రాసింది. ఈ సినిమా ఓటీటీలో సోనీ లివ్



తో పాటు అమెజాన్ ప్రైమ్ , ఆహాలో ప్రస్తుతం స్ట్రీమింగ్ అవుతుంది. అయితే ఈ సినిమాను ఓటీటీలో నుంచి బ్యాన్ చేయాలంటూ కేంద్ర ప్రభుత్వాన్ని సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ కోరింది. ఈ చిత్రాన్ని మరి దారుణంగా తెరకెక్కించడంతో పాటు చిన్న పిల్లలను క్రూరంగా చంపడం. గర్భిణి యువతిని.. కళ్లు లేని యువకుడిని చంపే సన్నివేశాలు దారుణంగా ఉన్నయంటూ సెన్సార్ బోర్డ్ తెలిపింది. అందుకే ఈ సినిమాను ఓటీటీలో నుంచి తొలగించాలని కోరుతూ లేఖ రాసినట్లు సమాచారం. మరోవైపు ఇప్పటికే ఈ సినిమాను టీవీలో ప్రసారం చేయకుండా బ్యాన్ విధించినట్లు తెలుస్తుంది.


నయనతార

# జైల్లో ఉన్నట్లు అనిపించింది


సూర్య

కోలీవుడ్ స్టార్ హీరో సూర్య నటిస్తున్న తాజా చిత్రం 'రెట్రో'. ఈ సినిమాను కార్తీక్ సుబ్బరాజ్ తెరకెక్కిస్తుండగా.. జోజు జార్జ్, జయరామ్, కరుణాకర్ కీలక పాత్రలో కనిపిస్తున్నారు. దానిని 2డీ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై జ్యోతిక, సూర్య కలిసి నిర్మిస్తున్నారు. అయితే ఈ చిత్రానికి సంతోష్ నారాయణ్ సంగీత దర్శకుడిగా వ్యవహరిస్తున్నారు. ఇందులో సూర్య సరసన పూజా హెగ్డే హీరోయిన్‌గా నటిస్తోంది. అయితే ఈ సినిమా తెలుగు రాష్ట్రాల డిస్ట్రిబ్యూషన్ హక్కులు ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ దక్కించుకుంది. షూటింగ్ శరవేగంగా జరుగుతున్న 'రెట్రో' మూవీ మే 1న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కాబోతుంది. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న సూర్య కీలక వ్యాఖ్యలు చేశారు. 'చెన్నైలోని బీఎస్ఎన్ఎల్ కార్యాలయంలో 'రెట్రో' కోసం పెద్ద జైలు సెట్ ఏర్పాటు చేశారు. అయితే అందులోనే లైబ్రరీ, వంటగది, అన్నింటినీ ఆర్ట్ డిపార్ట్‌మెంట్ వాళ్లు అద్భుతంగా తీర్చిదిద్దారు. అందులో ఐదు రోజులు ఓ పాట షూట్ చేశాం. ఆ ఐదు రోజులు నాకు నిజంగా జైలులో ఉన్నట్లు అనిపించింది. ఆ పాటలో డ్యాన్స్ మూమెంట్స్ చాలా బాగుంటాయి. అలాగే 'రెట్రో' చిత్రంలో అన్ని భావోద్వేగాలు ఉంటాయి'' అని చెప్పారు.

# మాత్రలతోనే మత్తులోకి




సింగర్ కల్పన

సింగర్ కల్పన తాను ఆత్మహత్యాయత్నానికి పాల్పడలేదని తెలిపింది. తాను సుసైడ్ అటెంప్ట్ చేయలేదని, తన కూతురితో జరిగిన మనస్పర్థల కారణంగా నిద్ర లేకపోవడంతో అధిక మోతాదులో నిద్రమాత్రలు తీసుకోవడం వల్ల అపస్మారక స్థితిలోకి వెళ్లినట్లు వివరణ ఇచ్చారు. ఈ విషయంలో ఎవరి తప్పులేదని కల్పన తెలిపినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ సంఘటనపై కేపీహెచ్‌బీ పోలీసులు ప్రెస్ నోట్ విడుదల చేశారు. పోలీసుల వివరాల ప్రకారం.. సింగర్ కల్పనా రాఘవేంద్ర గత 5 ఏండ్లుగా తన భర్త ప్రసాద్‌తో కలిసి హైదరాబాద్‌లోని ఒక విల్లాలో నివసిస్తున్నారు. ఇటీవల ఆమె కుమార్తె, కల్పనకి, ప్రసాద్‌కి చదువు విషయంలో గొడవ జరిగింది. ఈ విషయంలోనే కల్పన ఒత్తిడికి గురి అయ్యింది. అయితే ఈ విషయం జరిగిన అనంతరం కల్పన హైదరాబాద్ కి తిరిగివచ్చారు. అయితే కల్పన హైదరాబాద్ కి వచ్చిన అనంతరం ఆమె భర్త ఫోన్ చేయగా.. కల్పన నుంచి స్పందన లేదు. దీంతో ఆందోళన చెందిన ఆయన కల్పన ఉంటున్న ఆపార్ట్‌మెంట్ సభ్యులకు సమాచారం అందించాడు. అయితే ఆపార్ట్‌మెంట్ సభ్యులు కేపీహెచ్‌బీ పోలీసులకు సమాచారం అందించడంతో వెంటనే కల్పన ఉన్న ఫ్లాట్ దగ్గరికి వచ్చిన పోలీసులు తలుపులు తెరిచేందుకు ప్రయత్నించారు. అయితే తాళం తెరుచుకోకపోవడంతో.. వెనుక వైపు ఉన్న కిచెన్ బాల్కనీ నుంచి లోపలికి ప్రవేశించి, బెడ్ రూమ్‌లో అపస్మారక స్థితిలో ఉన్న కల్పనను సమీపంలోని ఆస్పత్రికి తరలించినట్లు పోలీసులు వెల్లడించారు.

# లాంగ్ వాల్ ప్రాజెక్టు మాకొద్దు

- తేల్చిచెప్పిన పాత శాంతిఖని పరిసర గ్రామాల ప్రజలు
- ఉద్రిక్తత మధ్య ప్రజా అభిప్రాయ సేకరణ
- రైతుల నిరసన సెగ
- సింగరేణిదంతా మోసమే
- ఆ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా నినాదాలు



**బెల్లంపల్లి, మార్చి 6 (ప్రభాత సమాచారం)**

అది ఓ పాత ప్రాజెక్టు రెన్యూవల్ కోసం ఏర్పాటు చేసిన ప్రజాభిప్రాయ సేకరణ. ప్రశాంత వాతావరణంలో జరగాలి. కానీ భారీ ప్రత్యేక పోలీసు బలగాల మోహరింపు, బందూకులు, మెటల్ డిటెక్టివ్ ద్వారం తనిఖీల మధ్య జరిగింది. మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పాత భూగర్భ శాంతిఖని ఆవరణలో సింగరేణి యాజమాన్యం, పర్యావరణ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం రసాభాసాగా మారింది. శాంతిఖని లాంగ్ వాల్ ప్రాజెక్టు బొగ్గు ఉత్పత్తి ప్రక్రియకి అనుమతి వచ్చింది. కాలుష్య నియంత్రణ మండలి అనుమతి కోసం గురువారం పబ్లిక్ హియరింగ్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ మోతిలాల్, మందమర్రి జీఎం దేవేందర్, పర్యావరణ కాలుష్య నియంత్రణ మండలి అధికారి లక్ష్మణ్ ప్రసాద్ హాజరయ్యారు. ప్రజాభిప్రాయ సేకరణకు పాత శాంతిఖని వేదిక అయింది. అక్కడికి లాంగ్‌వాల్ ప్రాజెక్టు బాధిత గ్రామాల రైతులు, ప్రజలు వచ్చి గొడవ చేస్తారని ముందస్తుగానే సింగరేణి యాజమాన్యం గని ఆవరణలో కనుచూపు మేరకు పోలీసు బలగాలతో నింపివేసింది. బెల్లంపల్లి, జైపూర్ ఏసీపీలు రవికుమార్, వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో బెల్లంపల్లి, జైపూర్ సబ్ డివిజన్ పరిధిలోని సీఐలు, ఎస్ఐల ఆధ్వర్యంలో పబ్లిక్ హియరింగ్ సమావేశం సాగింది. సమావేశం ముఖద్వారం వద్దనే మెటల్ డిటెక్టివ్ ద్వారాలు ఏర్పాటు చేశారు. ప్రాజెక్టును వ్యతిరేకించే రైతులు, స్థానికేతరులెవరినీ లోనికి అనుమతించలేదు. కట్టుదిట్టమైన సాయుధ పోలీసు బలగాల మొహరింపు మధ్య పబ్లిక్ హియరింగ్ ఉత్కంఠతో జరిగింది.

**ఆధ్యంతం తీవ్ర ఉద్రిక్తత..**

సమావేశం ప్రారంభ ఉపన్యాసం మందమర్రి జీఎం జి. దేవేందర్ చేశారు. ఇది ఓపెన్ కాస్ట్ కోసం కాదని, పాత భూగర్భ గని బొగ్గు ఉత్పత్తి అనుమతుల కోసం మాత్రమే అని అన్నారు. ఓపెన్ కాస్ట్ అనే వాదనలు పూర్తిగా అపోహలు మాత్రమే అని ఆయన స్పష్టం చేశారు. భూగర్భ పునరుత్పత్తి కోసం కాలుష్య నియంత్రణ మండలి అనుమతి తప్పనిసరని పేర్కొన్నారు. అందుకోసం అందరూ సహకరించాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. తాగు, సాగునీరు, రహదారులు, స్వయం ఉపాధి ఇతర అభివృద్ధి పనులకు ప్రత్యేకంగా నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తామన్నారు. ఇదే క్రమంలో సమావేశాన్ని బాధిత రైతులు ముట్టడించారు. సమావేశంలోనికి అనుమతించాలని డిమాండ్ చేశారు. దీంతో ఒక్కసారిగా ఉద్రిక్తత నెలకొంది. లాంగ్ వాల్ ప్రాజెక్టు వద్దంటూ మార్కెట్ మాజీ చైర్మన్ కార్కూరి రాంచందర్, లాంగ్ వాల్ ప్రాజెక్టు వ్యతిరేక కమిటీ ఆధ్వర్యంలో ఆందో ళనకు దిగారు. రైతులు, ఆందోళనకారులు ప్రాజెక్టు వ్యతిరే కంగా నినాదాలు చేశారు. దాంతో పోలీసు బలగాలు రైతుల ను ఎంత కంట్రోల్ చేసినా శాంతించలేదు. చేసేదేమీ లేక పోలీసులు రైతులను సమావేశంలోకి అనుమతించారు. సమావేశ హాల్లోకి వచ్చిన రైతులు, ప్రాజెక్టు వ్యతిరేక కమిటీ నాయకులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. దీంతో జీఎం ప్రసంగం మధ్యలోనే నిలిచిపోయింది. ఒక్కసారి గా సమా వేశం వేడెక్కింది. అప్పటిదాకా ప్రశాంతంగా ఉన్న సమావే శంలో రైతుల ఆందోళనతో ఉద్రిక్తత చోటు చేసుకుంది.

**మాకొద్దు లాంగోవాల్ ప్రాజెక్టు..**

పబ్లిక్ హియరింగ్‌లో రైతుల ఆందోళనతో గందరగోళం చోటు చేసుకుంది. లాంగ్ వాల్ ప్రాజెక్టు వద్దంటూ రైతులు గళమెత్తారు. పంట భూములు విధ్వంసం అవుతాయని రైతులు ప్రాజెక్టును వ్యతిరేకించారు. తొలుత 2004లో చేపట్టిన ఇదే ప్రాజెక్టు వల్ల లింగాపూర్, పెరకపల్లి, బట్వాన్పల్లి, ఆకనపల్లి, పాత బెల్లంపల్లి గ్రామాల్లో భూగర్భ జలాలు తగ్గుముఖం పట్టాయని, తద్వారా పంట పొలాలు దెబ్బతిన్నాయని వాపోయారు. చెరువులు ఎండిపోయాయని కన్నీటి పర్యంతమయ్యారు. రోడ్లు, కాలువలు, తాగునీరు, సాగునీరు, స్కూలు, స్వయం ఉపాధి, ఇతర అభివృద్ధి కార్యక్రమాలను చేపడతామని యజమాన్యం మోసం చేసిందని నిలదీశారు. సింగరేణి యాజమాన్యం



మాయమాటలు నమ్మమని తేల్చి చెప్పారు. ఒకసారి ఇలానే అధికారులు చెప్పిన మాటలు నమ్మి మోసపోయామని వాపోయారు. మళ్లీ అవే మాటలకు మోసపోమని ప్రాజెక్టు విస్తరణను అనుమతించమని రైతులు, నాయకులు చెప్పారు. రైతులకు తగిన సమాధానం ఇవ్వలేక అధికారులు మౌనం పాటించారు. ప్రాజెక్టుకు అనుకూలంగా మాట్లాడుతున్న కొంతమంది కార్మిక సంఘాల నాయకుల ప్రసంగాలపై నిప్పులు చెరిగారు. అడగడుగునా ప్రాజెక్టు వ్యతిరేక ప్రసంగాలను అడ్డుకున్నారు. ఎంత చెప్పినా ఆందోళనకారులు, రైతులు శాంతించలేదు. అంతటితో ఆగకుండా ఆందోళనకారులు, రైతులు వేదికపైకి వచ్చి ప్రాజెక్టు వద్దని అన్నారు. సమావేశంలో రైతుల పక్షాన ఆందోళనకు నాయకత్వం వహిస్తున్న కారుకూరి రామచందర్, చాంద్ పాషా, బత్తుల రవి, తెలంగాణ రైతు సమితి రాష్ట్ర అధ్యక్షుడు ముడిమడుగుల మల్లన్న, పౌర హక్కుల సంఘం నాయకుడు పర్వతాలు, రైతులు, ఆందోళనకారులు ప్రాజెక్టు నూతన అనుమతులను నిలిపివేయాలని డిమాండ్ చేసి సమావేశం నుంచి వెళ్లిపోయారు. ప్రజాభిష్టాన్ని ధిక్కరిస్తే తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. ప్రాజెక్టు అనుమతి సమావేశ ఘట్టం ముగియడంతో సింగరేణి యాజమాన్యం, పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. కార్యక్రమంలో శాంతి గని మేనేజర్ విజయ్ కుమార్ సిన్హా, ఏజెంటు అబ్దుల్ ఖాదర్, అధికారులు పాల్గొన్నారు.

# నీట్ అర్హత పరీక్ష కోసం పరీక్ష కేంద్రాలను సిద్ధం చేయాలి

**ఆదిలాబాద్, మార్చి 6 (ప్రభాత సమాచారం)**

మే 4వ తేదిన జరిగే నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ (నీట్ ) యూజి పరీక్ష నిర్వహణ కోసం జిల్లాలో పరీక్షా కేంద్రాలను గుర్తించి రిపోర్ట్ సమర్పించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మే4న



జరగనున్న జాతీయ అర్హత ప్రవేశ పరీక్ష నీట్ యూజి -2025 పరీక్ష నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో జిల్లా పాలనాధికారి రాజర్షి షా, జిల్లా ఎస్పీ గౌస్ ఆలంతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నీట్ అర్హత పరీక్ష కోసం పరీక్ష కేంద్రాలను జిల్లాలో గల కేంద్రీయ విద్యాలయాలు,ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, రైల్వే స్కూల్స్, ఆర్మీ స్కూల్స్, ఇంజనీరింగ్ కళాశాలలు, సిబిఎస్ఈ విద్యాలయాలు, ఏకలవ్య మోడల్ రెసిడెన్సియల్ పాఠశాలలను సందర్శించి అందులో ఉన్నంటువంటి మౌలిక వసతులు అలాగే చేపట్టాల్సిన చర్యలపై తక్షణమే నివేదిక అందించాలని ఆదేశించారు. నీట్ పరీక్ష నిర్వహణ కోసం పరీక్ష కేంద్రాల ఎంపికకు నియమ నిబంధనల ప్రకారం అందులో ఉండాల్సిన మౌలిక వసతుల గురించి ఆరా తీశారు. జిల్లాలో అభ్యర్థులు పరీక్ష రాసే వీలున్నందున పరీక్ష నిర్వహణ రోజున అభ్యర్థులకు ఎటువంటి ఇబ్బందీ లేకుండా పరీక్ష రాసేందుకు వీలుగా బెంచీలు, కుర్చీలు, తాగునీరు, మూత్రశాలలు, సీసీ కెమెరాల పనితీరు, తరగతి గదులు, లైటింగ్, ఫ్యాన్లు, విద్యుత్ సరఫరా, తదితర సౌకర్యాలను పర్యవేక్షించి కేంద్రాలలో మౌలిక సదుపా యాలపై నివేదిక అందించాలని ఆ నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు చేపట్టడం జరుగుతుందని అలాగే ప్రతి గదికి 24 మంది అభ్యర్థులు పరీక్ష రాసేలా గదులు ఉండాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్యామలా దేవి, సబ్ కలెక్టర్ యువరాజ్, ట్రైనీ కలెక్టర్ అభిగ్యాన్, వినోద్ కుమార్ పాల్గొన్నారు.



విలేకరులు కావలెను
ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ప్రభాత సమాచారం తెలుగు దినపత్రికకు ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పని చేయుటకు జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జీలు, మండలాల వారిగా విలేకరు కావలెను.
ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి
9440977660, 9110718194
PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY

## అభివృద్ధి పనులకు నిధులు కేటాయించండి

**రాష్ట్ర ట్రైబల్ వెల్ఫేర్ కార్యదర్శిని కలసి వినతి పత్రం అందజేసిన ఖానాపూర్ ఎమ్మెల్యే**

**ఉట్నూర్, మార్చి 6 (ప్రభాత సమాచారం)**

అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని తెలంగాణ రాష్ట్ర ట్రైబల్ వెల్ఫేర్ కార్యదర్శి శరత్‌ను ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు గురువారం కలసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉట్నూర్ మండల కేంద్రంలోని నూతన ఐటిడిఏ భవన నిర్మాణానికి 15కోట్లు,నూతన స్టడీ సర్కిల్ నిర్మాణానికి 2 కోట్లు,నూతన రాజ్ గోండు సేవ సమితి గుస్సాడి గుట్ట వద్ద నూతన భవన నిర్మాణానికి 1కోటి రూపాయలు,పాత ఉట్నూర్ నుండి కొమ్ముగూడ వరకు రోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.ఖానాపూర్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు.



## హైబిజ్ అవార్డుకు నిర్మల్ మహిళా సమాఖ్య సభ్యులు ఎంపిక

**నిర్మల్, మార్చి 6 (ప్రభాత సమాచారం)**

మార్చి 8 మహిళా దినోత్సవం సందర్భంగా ప్రతీ ఏటా ప్రధానం చేసే 'షి ఇన్స్ పైర్' ఆరవ ఎడిషన్ అవార్డుల్లో భాగంగా నిర్మల్ జిల్లా సోన్ మండలం పాక్ పట్ల గ్రామానికి చెందిన శ్రీ వినాయక మహిళా స్వయం సంఘ సభ్యురాలు సంఘెం పుష్పలతకు పాడి ఉత్పత్తులు, చీరలు, మహిళా ఉత్పత్తులను తయారు చేసినందుకు గానూ ఉత్తమ మహిళా వ్యాపారవేత్తగా హైబిజ్ అవార్డు లభించింది. 8న మహిళా దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోడిఆర్డిఓ విజయలక్ష్మితో కలిసి అవార్డును అందుకోనున్నారు.